విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

ప్రత్యేక హోదా ఇవ్వకుంటే పోరాటమే

రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-నరసరావుపేట: ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వనర్ షేక్ సుభాని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయం లో బుధవారం విద్యార్థి, యువజన సంఘాల ఐకాస రౌండ్ టేబుల్ సమావేశం ఏఐవైఎఫ్ అధ్వర్యంలో జరిగింది. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి ఫిబ్రవరి 4 వరకు శ్రీ సత్య సాయి జిల్లా హిందూపూరం నుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని, 25న పల్నాడు జిల్లా నరసరావుపేటకు విచ్చేస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు, యువకులు రాజకీయ పార్టీలకు అతీతంగా జరిపే తమ పోరాటం దిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చే విధంగా దద్దరిల్లాలని అన్నారు. జగన్ అధికారంలోకి రాకముందు తాను అధికారంలోకి వస్తే కేంద్రంలో ఏ పార్టీ ఉన్న వారి మెడలు వంచైనా ఏపీకి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని అంశాలు నెరవేరుస్తా నని హామీ ఇచ్చి ఈరోజు నరేంద్ర మోదీ, అమిత్ షా దగ్గర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. రాష్ట్ర సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యాడని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసిందన్నారు. విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కుపై కేంద్రాన్ని నిలదీయకుండా పరిపాలన చేస్తున్న జగన్ ప్రభుత్వంపై పోరాట చేస్తామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్,కాసా రాంబాబు, నిరుద్యోగ పోరాట సమితి నాయకులు మర్రివేముల శ్రీనివాస్, సీపీఎం నాయకులు గోపాలరావు, యంఐఎం నాయకులు మస్తాన్ వలి, కరీముల్లా, మౌలాలి, బుదాల శ్రీనివాసరావు, ఉలవలపుడి రాము, వైదన వెంకట్, శేఖర్, బాలు, గోదా జాన్ పాల్, శివ, సామియేలు, సీఐటీయూ నాయకులు అంజనేయ నాయక్, బి.శివకుమారి, కామినేని రామారావు, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి గుండాల హర్ష, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ వరకు వేచి చూడకుండా ఎప్పటికప్పుడు రిజర్వాయర్లు, ఫిల్టరేషన్ పాయింట్స్, పైప్ లైన్ల మరమ్మతులు చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అధికారుల ఆదేశించారు. ఏటుకూరు చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, రిజర్వాయర్ వద్ద ఫిల్టర్ బెడ్స్, తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ వద్ద సిసి రోడ్, ఫిల్టర్ బెడ్‌లను బుధవారం పరిశీలించి, నాణ్యత, కొలతలను తనిఖీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తాగునీటి కొరత రాకుండా, కలుషిత నీటి సరఫరా జరగకుండా పటిష్ట ప్రణాళిక ప్రకారం తాగునీరు సరఫరా చేయాలన్నారు. ప్లాంట్‌లో ముడి నీటి శుద్ధి వివరాలు, శుద్ధి చేసిన నీటి నాణ్యతను టర్బిడ్ మెషిన్ ద్వారా పరిశీలించారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా సంయుక్త బాధ్యత తీసుకోవాలన్నారు.

కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ.లు కొండారెడ్డి, శాంతిరాజు, డి.ఈ.ఈ.లు శివకుమార్, కళ్యాణ రావు, ఏ.ఈ.లు రాంబాబు, రవికిరణ్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

16,195 మందికి జగనన్న తోడు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్న తోడు ఆరో విడతలో 16,195 మంది లబ్ధిదారులకు రూ.10 వేలు చొప్పున రూ.16.20 కోట్లు, 32,783 మందికి రూ.82 లక్షల వడ్డీ రాయితీని సీఎం జగన్ జమ చేసినట్టు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సీఎం తన క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం జగనన్న తోడు, వడ్డీ రాయితీని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్‌లో విడుదల చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, శాసనసభ్యులు మద్దాళి గిరిధర్, మహమ్మద్ ముస్తఫా, ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిరు వ్యాపారులకు ప్రభుత్వం జగనన్న తోడు పథకం ద్వారా జిల్లాలో ఆరు విడతలలో 67,811 మంది లబ్ధిదారులకు రూ.67.79 కోట్లు రుణాలు మంజూరు చేసినట్టు చెప్పారు. వడ్డీ రాయితీ రూ.277.68 లక్షలు అన్నారు. క్రిస్టినా మాట్లాడుతూ చిరు వ్యాపారుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం వైఎస్సార్ చేయూత, ఆసరా ద్వారా సాయం అందిస్తుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, రాష్ట్ర కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ మణికంఠ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకట నారాయణ పాల్గొన్నారు.

పట్టాభిపురం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక పట్టాభిపురం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆవరణను బంతిపూలు, మామిడి తోరణాలు, రంగవల్లులు, గొబ్బెమ్మలతో తీర్చిదిద్దారు. భోగి మంటలు, హరిదాసు సంకీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, ముత్తయిదువుల ఆశీర్వచనాల పాటల నడుమ అత్యంత కోలాహలంగా చిన్నారులకు భోగి పండ్లు పోశారు.చిన్నారులు నృత్యాలు చేసి సందడి చేశారు. పాఠశాల కార్యదర్శి ఎం.రామకృష్ణ పరమహంస మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లు తెలియజేశారు. పారిశ్రామికవేత్త ఐలం కోటేశ్వరరావు, ఎన్నారై బి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ ఎం.ఎల్.ఎన్ మూర్తి, అకాడమిక్ అడ్వైజర్ మాధవ పెద్ది రమణి, ప్రిన్సిపాల్ డి కళ్యాణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ బాల్ బాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ, గుంటూరు ఆధ్వర్యంలో సీఎం కప్ జిల్లా స్థాయి బాల్ బాడ్మింటన్ (18 సంవత్సరాలు పైబడిన మహిళ,పురుష) క్రీడాకారుల ఎంపిక గురువారం స్థానిక ఎన్జీవోస్ (గ్రౌండ్స్ (గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఎదురు)లో నిర్వహించబడునని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారి పి.వెంకటనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9396990666 సంప్రదించాలని కోరారు.

'పది' మోడల్ పేపర్ల పంపిణీ

విశాలాంధ్ర, వినుకొండ: స్థానిక టౌన్ ఫస్ట్ వార్డ్ గర్ల్స్ హై స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్లెట్స్ బుధవారం విశ్వ సాయి జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఏడాది కొత్తగా 6 పేపర్లతో పరీక్ష నిర్వహించబోతున్నారు. పరీక్షా విధానాన్ని కూలంకషంగా అర్థం చేసుకునే విధంగా మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్ లెట్ ను సిద్ధం చేశారు. హెచ్ఎం నాగలక్ష్మి, యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, విశ్రాంత ఎం.ఈ.ఓ భువనగిరి సుబ్రహ్మణ్యం, విశ్రాంత హెచ్ఎం అప్పరాజు నాగేశ్వరరావు, భాగవతుల రవికుమార్ , విశ్వ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యడవల్లి శ్రీవల్లి పావని , ప్రముఖ ఫిజిక్స్ ఉపాధ్యాయులు డాక్టర్ కే రామారావు, అధ్యాపక బృందం నాగమల్లేశ్వరరావు , సిద్ధికి , అప్పరాజు రామారావు, ఎలిజబెత్ రాణి పాల్గొన్నారు.

సినీ వినీలాకాశంలో సరిగమల చందమామ 'జేసుదాసు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సినీ వినీలాకాశంలో సరిగమల చందమామ కె.జె జేసుదాసు అని ప్రముఖ సంగీత విద్వాంసులు వీఎస్ఎన్ మల్లేశ్వరరావు అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో బుధవారం జేసుదాసు జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినిమా పాటకు సమున్నత గౌరవం తెచ్చిపెట్టిన అతికొద్ది మంది కళాకారుల్లో జేసుదాసు ఒకరని కొనియాడారు. భారతీయ సంగీత ప్రపంచంలో జేసుదాసు పేరు తెలియని వారుండరంటే అతిశయోక్తిలేదన్నారు.గాయకుడు డీటీ సాయిబాబు మాట్లాడుతూ జేసుదాసు గళంలో ఎవరికీ అందని ప్రత్యేకత ఉందని, దైవదత్తమైన ఆ స్వరం భక్తి సంగీతానికి భావోద్వేగపు పరిమళాలను అద్దిందని, లలిత సంగీతాన్ని సుధారసం చేసిందని తెలిపారు. కొండా శివరామిరెడ్డి, రాజశేఖర్, పోతురాజు, వెంకటేశ్వర్లు, నారాయణ, మధుసూధనరావు, బాబూరావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో టైపిస్ట్స్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను బుధవారం ఎంపీపీ యేచూరి సునీతా సాయి శంకర్ ఆవిష్కరించారు. ఎంపీడీవో గుప్తా, పరిపాలనాధికారి పి.శివప్రసాద్, రాజు, డి.శివకుమారి, రవి, పుల్లయ్య పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రక్తహీనతతో బాధపడుతున్నవారిని గుర్తించి వారికి పౌష్టికాహారంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బందిపై ఉందని ఐసిడియస్ ఫిరంగిపురం సెక్టార్ సూపర్‌వైజర్ హేమలతా పేర్కొన్నారు. నుదురుపాడు సచివాలయం పరిధిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా గర్భిణీలు, బాలింతలలో రక్త హీనతపై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. సూపర్‌వైజర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం బాలింతలు, గర్భిణీలు, అంగన్‌వాడీ బాలలకు పంపిణీ చేసి పౌష్టికాహారం వలన కలిగే ఉపయోగాలు,పరిసరాలు శుభ్రత,ఆరోగ్యం గురించి తెలియజేయాలని చెప్పారు. సర్పంచ్ శివనాగమల్లేశ్వరి, ఎంపిటిసి సీతారామిరెడ్డి, శౌరీజోజి, ఎఎన్‌యంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆషాలు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 216వ జయంతిని బుధవారం స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు, జాతీయ ప్రధాని కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను చరిత్రలో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం చేయాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లే ఈశ్వరరావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, వెంకట్, విజయ, తురక శ్రీకాంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర కులానికి వన్నెతెచ్చిన మహోన్నతుడు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వాతంత్ర సమరయోధుడు, బీసీల ముద్దుబిడ్డ, వడ్డెర కులానికి వన్నెతెచ్చిన మహోన్నతుడు వడ్డే ఓబన్న అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజకజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓబన్నను ఆదర్శంగా తీసుకొని వడ్డెర జాతి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

'స్ఫూర్తి' గడువును పొడిగించండి

కేంద్ర మంత్రికి నరసరావుపేట ఎంపీ అభ్యర్థన

విశాలాంధ్ర-గుంటూరు : దేశంలో సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధి అందించే (స్ఫూర్తి) పథకం గడువును పొడిగించాలని, దీని ద్వారా లక్షలాది మంది కళాకారులు లబ్ధిపొందనున్నారని కేంద్ర మంత్రి నారాయన్ తాతు రానేకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థించారు. వస్త్రాలు, హస్తకళలు, వెదురు, వ్యవసాయ-ప్రాసెసింగ్, ఖాదీ, కాయిర్ మొదలైన రంగాలు దీని నుంచి ఎంతో ప్రయోజనం పొందాయన్నారు. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని జిల్లాలను కవర్ చేస్తూ.. 16 క్లస్టర్లు ఆమోదించబడి.. చిత్తూరు, గుంటూరు, విశాఖపట్నం, తూర్పుగోదావరి, విజయనగరంలో ఆరు క్లస్టర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. కృష్ణా, తూర్పుగోదావరి, చిత్తూరు, విజయనగరం, గుంటూరు, విశాఖపట్నం, బాపట్ల, కడపలో మిగిలిన క్లస్టర్లు ఇంకా అమలు దశలోనే ఉన్నాయన్నారు. ఈ పథకం గడువు నవంబర్ 2022లో ముగిసినందున అమలులో ఉన్న క్లస్టర్‌లలోని కళాకారులు దీన్ని కొనసాగిస్తారా లేదా అన్న ఆందోళన చెందుతున్నారని, ఈ పథకాన్ని కొనసాగించేందుకు మంత్రివర్గం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వివరించారు. దాదాపు 10 వేల మంది హస్తకళాకారులు క్లస్టర్ల ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారని, కానీ అవి అమలు కోసం పెండింగ్‌లోనే ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలలో ఆమోదించబడిన అన్ని క్లస్టర్‌లు పనిచేసే తేదీ వరకు స్ఫూర్తి పథకాన్ని పొడిగించడాన్ని పరిశీలించి, కళాకారులకు మేలు చేయాలని కేంద్ర మంత్రికి లేఖ ద్వారా ఎంపీ విన్నవించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజా ప్రవాహం క్యాలెండర్‌ను వేద సీడ్స్ వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్, కాపు నాయకుడు ఊరుబండి శ్రీకాంత్‌లు ఆవిష్కరించారు.

మొల్లమాంబ జయంతిని
అధికారికంగా నిర్వహించండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్లమాంబ జయంతిని (మార్చి13) ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మొల్లమాంబ కళాపరిషత్ ఫౌండర్ మరియు చైర్మన్ గొల్లపల్లి లలిత్ ప్రజాపతి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జునను కోరారు. ఈ మేరకు గుంటూరులోని మంత్రి కార్యాలయంలో బుధవారం వినతిపత్రమును అందజేశారు. స్పందించిన మంత్రి మాట్లాడు తూ 15వ శతాబ్దంలో నిమ్న కులాల వారు చదువుకోవటమే గొప్పయితే ఆ పుట్టిన మహిళ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని చదివి కంద పద్యాలతో ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేవిధంగా 5 రోజుల్లో రాయటం చాలా గొప్ప విషయమని అన్నారు.ఇప్పటికి మొల్లమాంబ రాసిన రామాయణం మొల్ల రామాయణంగా చరిత్రలో మిగిలిపోయిందని స్పష్టంచేశారు. మొల్లమాంబ గొప్పతనాన్ని సీఎంకు తెలియజేసి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

నవశకానికి నాంది యువగళం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో నవశకానికి నాందిగా యువనేత నారా లోకేశ్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర నిలవబోతుందని తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, సంఘం డైరి డైరెక్టర్ కంచర్ల శివరామయ్య, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ఘని, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు అన్నారు. లోకేశ్ ఈ నెల 27న కుప్పం నుండి ఇచ్చాపురం వరకు చేపట్టబోయే 'యువగళం' పాదయాత్రకు సంబందించిన రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్లు బుధవారం పార్టీ కార్యాలయంలో అనుబంధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిమెట్ల దయరత్నం, జిల్లా టిడిపి కార్యదర్శి మాలెంపాటి శ్రీనివాసరావు, టీచర్స్ యూనియన్ నాయకులు మోహన్ రావు, టిఎన్‌టియూసి జిల్లా అధికార ప్రతినిధి గుంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే
సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిత్యం ప్రజలతో మమేకమవ్వటం వలన ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించటానికి సులువుగా ఉంటుందని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మమేకమవుతున్నామని చెప్పారు. బుధవారం 53వ డివిజన్ వసంతరాయపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంగళరావు నగర్‌లోని సైడు కాల్వలు నిర్మాణానికి రూ.8లక్షల వ్యయంతో చేపట్టనున్న కాల్వలకు శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ దూపాటి వంశీబాబు, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, వైసీపీ నాయకులు దూపాటి సాల్మన్, గంటా మరియమ్మ, పచ్చల మరియమ్మ, జంగం దాసు, జయప్రకాష్‌రెడ్డి, చెన్నుపాటి శ్రీనివాసరావు, లక్ష్మి, వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకే జీవో నెం.1: తెనాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రి సభలకు జీవో నెం.1 అమలు ఉండదని, ప్రతిపక్ష నాయకుల కార్యక్రమాలు మాత్రం జీవో నెం1 పేరుతో అడ్డుకుంటారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఏపీలో వైసీపీ నాయకులు అబద్దాలు చెబుతారు... కానీ చివరకు అధికారులు కూడా జీవో నెం.1 గురించి పచ్చి అబద్దాలు రవిశంకర్ అయ్యన్నర్‌తో చెప్పించడం చూస్తే విడ్డురంగా ఉందన్నారు. ఎస్సి నాయకులు చలో కావలి కి పిలుపునిస్తే పోలీసులతో హౌస్ అరెస్ట్ చేయించారన్నారు. రాజామాష్టారు, శివరామయ్య, రమేష్, అబ్దుల్ గని పాల్గొన్నారు.

దళారుల మాటలతో మోసపోవద్దు

విశాలాంధ్ర - బాపట్ల : రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, రైతు బరోసా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుకోవాలని ఎమ్మెల్యే కోన రఘుపతి సూచించారు. బుధవారం విలేకర్ల సమావేశంలో కోన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన ధాన్యం విక్రయించే విషయంలో దళారుల మాటలు విని పలు రకాలుగా ఇబ్బంది పడుతున్నారన్నారు. సివిల్ సప్లై అధికారులు సూచన మేరకు ఆర్‌బీకెల ద్వారా విక్రయించుకోవటం వల్ల మద్దతు ధర లభిస్తుందన్నారు. దళారులు, రైస్ మిల్లర్ల ఆగడాలను అరికట్టేందుకు ఆర్‌బీకెలు పనిచేస్తాయన్నారు. ఈ-క్రాపింగ్ ప్రకారం ఆన్లైన్లో ధాన్యం విక్రయించాల్సిన మిల్లు కేటాయించటం జరుగుతుందన్నారు. ధాన్యం బాడుగ ఖర్చు ప్రభుత్వమే ఇస్తుందన్నారు. గింజలు తేమశాతం ఫిక్స్ చేస్తే రైస్ మిల్లర్స్ దగ్గర పెరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. ధాన్యం విక్రయించిన 21 రోజుల్లోనే నగదు జమ చేస్తున్నట్టు చెప్పారు. నరాలశెట్టి ప్రకాశరావు, జోగి రాజా, మండే విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూడు, గూడు, గుడ్డ నినాదమే...

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముఖ్య మంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి అందరికీ కూడు, గూడు, గుడ్డ అనే నినాదాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక విధానంగా మార్చుకుని ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. 39వ డివిజన్ కృష్ణబాబునగర్ ఎస్సీ కాలనీ వాసులకు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఏఎంసీ చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, స్థానిక కార్పొరేటర్ షేక్.జుమ్మాబీ మార్కెట్ బాబుతో కలసి అప్పిరెడ్డి ఇళ్ళ పట్టాలు అందజేశారు. మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఏ కార్యక్రమమైనా ప్రజల సహకారంతోనే సంపూర్ణంగా విజయవంతమవుతుందన్నారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాల జాబితాలో మన ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నట్లు చెప్పారు. మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన వాటినే కాక చెప్పనివి కూడా చేసి చూపిస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జగనన్న శాశ్వత గృహ హక్కు పథకం కింద లబ్ది పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, ఎమ్మార్వో సాంబశివరావు, పార్టీ నేత గులాం రసూల్, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, కార్పొరేటర్లు షేక్ రోషన్, గురవయ్య, సాంబిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఉడతా కృష్ణ, 39వ డివిజన్ అధ్యక్షుడు షేక్ షఫి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సందర్శన

విశాలాంధ్ర , వినుకొండ: గుంటూర్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వై వి ఎస్ బి జి పార్థ సారథి స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టును బుధవారం సందర్శించారు. రికార్డ్ రూమ్, ప్రాపర్టీ రూమ్, గదులు, కోర్టు భవనమును పరిశీలించారు. కోర్టు నందు ఎక్కువ కేసులు ఉన్నాయి కావున అదనపు కోర్టు మంజూరు కొరకు స్థలమును, భవనములను పరిశీలించారు. ఇక్కడ ఉన్న కేసులు దృష్ట్యా వినుకొండ పట్టణమునకు నాలుగు కోర్టులు కావలసిన అవసరం ఉంది అని తెలియచేశారు. అనంతరము న్యాయవాదు లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసినారు.ఈ కార్యక్రమములో వినుకొండ న్యాయమూర్తి ఏ తౌషిద్ హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులరాలు అరే సామ్రాజ్యం, కార్యవర్గ సభ్యులు జూనియర్, సీనియర్ న్యాయవాదులు పోలీసులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సాంప్రదాయ దుస్తులతో అలరించిన చిన్నారులు

విశాలాంధ్ర , వినుకొండ: స్థానిక నరసరావుపేట రోడ్డులోని గీతమ్స్ హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత చిన్నారులకు బోగీ పండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులతో, హరిదాసు వేషధారణలతో చిన్నారులు అలరించారు. కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ మకర సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు. సిస్టర్ శుభ విక్టోరియా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కూడారై ఉత్సవం

విశాలాంధ్ర, వినుకొండ: స్థానిక బోసు బొమ్మ సెంటర్ వద్ద చిన్న జీయర్ స్వామి నిలయములో నెల రోజులుగా నిర్వహిస్తున్న ధనుర్మాసాన్ని పురస్కరించుకొని బుధవారం కూడారై ఉత్సవాన్ని కనుల పండవగా నిర్వహించారు. శ్రీకృష్ణుడుకి 108 గంగాళాలతో పాయసం, 108 గంగాళాలతో వెన్నతో నివేదన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. నిర్వాహకురాలు మల్లికా ప్రసాద్ మాట్లాడుతూ,చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు.మాగులూరి లక్ష్మీ దంపతులు అన్నసంతర్పణ నిర్వహించారు. సనిశెట్టి సీతమ్మ , కొల్లిపరరాణి, కొణిజేటి అరుణ, పేరూరి కుమారి , మండల ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

బాజీ షరీఫ్‌కు ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర, వినుకొండ: పట్టణంలోని సంజయ్ గాంధీ నగర్ లో షేక్ బాజీ షరీఫ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మృతదేహాన్ని సందర్శించిన నివాళి అర్పించారు.

గన్నవరం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి

విశాలాంధ్ర-మాచర్ల: తెలుగు సాంప్రదాయం భావి తరాలకు అందించడం మన బాధ్యత అని గన్నవరం ఎం.పి.యు.పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.నాగ మురళి అన్నారు. పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాతి సంబరాలు నిర్వహించారు. భోగి మంటలు వేసి విద్యార్థులు నృత్యాలు చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. కె.శ్రీనివాసరావు, వి.లింగం, జి.నిర్మల మేరీ, ఎం.మారుతీరావు, బి.దీప్తి, సిలార్ పాల్గొన్నారు.

మర్రిచెట్టుపాలెంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో మర్రిచెట్టుపాలెం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు ఆటలుపోటీలు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఉపాధ్యాయులు అన్నారు. విద్యతో పాటు క్రీడలలో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. సంక్రాంతి వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. అప్పారావు, సత్యనారాయణ, రమాదేవి, సీతారావమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

సమన్వయంతో పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ముస్తఫా అన్నారు. తన కార్యాలయంలో బుధవారం వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలో ఎక్కడా అమలు చేయనివిధంగా సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారని వెల్లడించారు. తూర్పు నియోజకవర్గ పరిశీలకులు అడపా శేషు మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. వలంటీర్లు పారదర్శకంగా పని చేయటంతో ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలందుతాయన్నారు. ఈ సమావేశంలో తూర్పు మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, కార్పొరేటర్లు కామిరెడ్డి రంగారెడ్డి, మొహమూద్, పోలవరపు జ్యోతి, మర్రి అంజలి, యాట్ల రవి, షేక్.మీరావలి, ఆబీద్‌బాషా, యిర్రి ధనలక్ష్మీ సాయి, పఠాన్ రిహానా, వైసీపీ ఇన్‌ఛార్జ్ రాచమంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవులు లేని లోటు తీర్చలేనిది

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ నాయకులు జంపనాటి రాఘవులు లేని లోటు తీర్చలేనిదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక జెండా చెంట్టు సెంటర్‌లోని రాఘవులు గృహం వద్ద బుధవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించిన సీపీఐ శ్రేణులు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ సీపీఐ, ఏఐటీయూసీలో అవసరమైన అన్ని సందర్భాలలో చేసిన కృషి గొప్పదని, అలాగే నగరంలో మున్సిపల్ యూనియన్ నిర్మాణంలో, 16 రోజుల సమ్మె, 18 రోజుల సమ్మె కాలంలో రాఘవులు కీలక పాత్ర వహించారని గుర్తుచేసుకున్నారు. పాత గుంటూరు స్థానిక సమస్యలపై చేసిన పోరాటాలలో ఆయన పాత్ర కీలకం అయిందని అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాట్లాడుతూ, రాఘవులు మరణం దురదృష్టకరమన్నారు. సీపీఐ నగర సమితి తరపున కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ రాఘవులు మృతికి సంతాపం తెలియజేశారు. నూతలపాటి వెంకటేశ్వరరావు, 4వ డివిజన్ కార్యదర్శి రాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు బందెల రవికుమార్, యూనియన్ గౌరవాధ్యక్షులు అంతరాజు రవిశంకర్, కోశాధికారి కోటి వీరాంజనేయులు, అంగడి కృష్ణారావు, శ్రీనివాస్, ఆకిటి రామచంద్రుడు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలు పెంచాలి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుతున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని జిల్లా సంక్షేమ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్నారని చెప్పారు. అధికారంలోకి రాకముందు జగన్ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద విద్యార్థులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చి నేడు విద్యార్థుల్ని మోసం చేశారని వాపోయారు. గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు రూ.46లతో విద్యార్థులకు పౌష్టికాహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో అనేక సంక్షేమ హాస్టల్స్‌లో ఒక హాస్టల్ వార్డెన్‌ని మరొక హాస్టల్ ఇన్‌చార్జ్‌గా నియమించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, కమాటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా సంక్షేమ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు జ్ఞానదీప్, ఏశ్వంత్, సాయి, అమర్నాథ్, వీరాంజనేయులు, డేవిడ్, చందు, సుభాని, గౌతమ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను స్టాఫ్ నర్సుల పోస్టుల్లో భర్తీ చేస్తే ఉద్యమం తప్పదు

జీజీహెచ్ ఎదుట నిరసన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏఎన్ఎంలను స్టాఫ్ నర్సుల పోస్టులలో భర్తీ చేస్తే ఉద్యమం తప్పదని ఏపీ ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్వచ్ఛంద ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఎన్ఎం నర్సులను స్టాఫ్ నర్సులుగా సర్దుబాటు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)ఎదుట నర్సింగ్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద ప్రసాద్ మాట్లాడుతూ స్టాఫ్ నర్సుల పోస్టుల విషయంలో నర్సింగ్ వ్యవస్థ దిగజారేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ కాకుండా ఏఎన్ఎంలను స్టాఫ్ నర్సులుగా కేటాయించడమేమిటని ప్రశ్నించారు. ఏఎన్ఎంలు నర్సులులాగా రోగులకు సేవలు అందించడానికి అర్హులు కాదని, దీని వలన రోగుల ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుంచి స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చెయ్యకుండా ఈ ప్రభుత్వం మోసగిస్తుందని ఆరోపించారు. నర్సింగ్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. మనీషా, శివమ్మ, సౌజన్య తదితర ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

చిరంజీవికి మరో మైలురాయి వాల్తేరు వీరయ్య

విశాలాంధ్ర - బాపట్ల : మెగాస్టార్ చిరంజీవి తన కెరీర్‌లో వాల్తేరు వీరయ్య మరో మైలురాయిగా నిలుస్తుందని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తెలిపారు. పట్టణంలోని హోటల్ గౌతమ్ గ్రాండ్‌లో బుధవారం వాల్తేరు వీరయ్య సినిమా రచయత, స్క్రీన్‌ప్లే అందించిన కోన వెంకట్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోన వెంకట్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి తన సినీ చరిత్రలో నటించిన అనుభవాలతో నేటి ప్రేక్షకులు ఆలోచనలకు అనుగుణంగా నటనతో మెప్పించేలా నటించారన్నారు. చిరంజీవి కెరీర్‌లో వాల్తేరు వీరయ్య సినిమా బెస్ట్ సినిమాగా నిలుస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి, చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య రెండు సినిమాలు సంక్రాంతికి విడుదల కావటం సంతోషదాయకమన్నారు. కోన ఫిల్మ్ కార్పోరేషన్లో లోకల్ ఆర్టిస్టతో వెబ్ సిరీస్‌తో ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.ప్రముఖ దర్శకులు రాజమౌళి తీసిన త్రిబుల్‌ఆర్ సినిమాలో పాటకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావటం గర్వకారణమన్నారు.

మంత్రి అంబటిపై చర్యలు తీసుకోవాలి : ఆళ్ళ

విశాలాంధ్ర-గుంటూరు : సంక్రాంతి సంబరాల పేరిట నిషేధిత లాటరీ వ్యాపారం చేసి పేద ప్రజలను దోచుకున్న మంత్రి అంబటి రాంబాబుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సంక్రాంతి లక్కీ డ్రా పేరుతో స్వయంగా మంత్రే రంగంలోకి దిగి లాటరీలను కొనాలని హుకుం జారీచేయటం పట్ల గతవారం జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు కోర్టుని ఆశ్రయించారన్నారు. ఈ నేపథ్యంలో అంబటి రాంబాబు లాటరీ దందాపై పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బుధవారం కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల పట్ల జనసేన పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందని ఆళ్ళ హరి తెలిపారు. ఈ లాటరీల్లో రూ.30 లక్షల బహుమతులు పెట్టి దాదాపు రూ.2 కోట్ల లాటరీలను అమ్మారన్నారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించటంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సబ్ కలెక్టర్,ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవో, వ్యవసాయ, విద్యా శాఖ అధికారులు, హౌసింగ్,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ పంట ఈ క్రాప్ బుకింగ్, పిఎం కిసాన్ ఈ కేవైసీ జనవరి 13 నాటిక పూర్తి చేయాలన్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు జరగకుండా రెవెన్యూ పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో అసైన్మెంట్ ల్యాండ్ వివరాలు, స్మశనవాటికల స్థలాల వివరాలను నిర్దేశించిన ఫార్మేట్ లో వెంటనే అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన అన్నిరకాల మ్యూటేషన్లు, భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయ అధికారి మోహన రావు, డీఈవో శైలజ, పంచాయతీ రాజ్ ఎస్ఈ శేషశ్రీ, సీపీవో శేషశ్రీ పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో ప్రభుత్వమే ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రభుత్వమే చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బైరగాని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని నుదురుపాడు, ఫిరంగిపురం గ్రామాల్లో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 10శాతం ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కాలేదన్నారు. లబ్ధిదారులు కొంతమందికి ఆర్థిక స్థోమత లేక పోవడమే కారణమన్నారు. మౌలిక సదుపాయాలు లేకపోవడం ప్రధాన కారణమన్నారు. 1785 ఇళ్ళు మంజూరు కాగా 176 ఇళ్ళు మాత్రమే పూర్తికావడం శోచనీయమన్నారు. అధిక ధరల వలన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం సాధ్యం కావడం లేదని లబ్ధిదా రులు వాపోతున్నారన్నారు. ఇల్లు పూర్తి చేయాలంటే ప్రభుత్వం ఇచ్చిన దానికంటే అదనంగా మూడు లక్షలు వరకు అప్పు చేయాల్సి వస్తుందనిఆవేదన వ్యక్తం చేశారు. పొలాలకు వెళ్ళే డొంక రోడ్లను బాగు చేయాలని రైతులు కోరుతున్నట్లు చెప్పారు. జగనన్న ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలంటే కనీసం ప్రభుత్వం రు.5లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారన్నారు. ఇల్లు నిర్మాణం చేయని వారిని తొలగించి మరొకరికి ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పడం సరైన నిర్ణయం కాదని అన్నారు. పార్టీ మండల కార్యదర్శి షేక్. మస్తాన్‌వలి, కమిటీ సభ్యులు వణుకూరి నరేంద్ర, ఆకారపు అంకారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పాలన: ఉమ్మారెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పాలన సాగిస్తున్నాడని ఏ.పి. లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యే కోన రఘుపతి, జిల్లా సయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు చేతుల మీదుగా లబ్దిదారులకు వడ్డీ రాయితీ నగదును చెక్కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మారెడ్డి మాట్లాడుతూ కుల, మత భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సమానంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి పెట్టుబడులుగా విద్యారంగం నిలుస్తుందని ఆయన అభివర్ణించారు.

బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ మహిళలు ఆత్మగౌరవంతో జీవించేలా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. దేశంలో జి.డి.పి. అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ ప్రథమశ్రేణిలో ఉందన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ పేద మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించడానికి రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. వడ్డీ వ్యాపారుల ఊబిలో నుంచి చిరువ్యాపారులను ఆదుకునేలా జగనన్న తోడు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జగనన్న తోడు పథకం కింద బాపట్ల జిల్లాలో 27,759 మంది మహిళలకు రూ. 66,96,848లు వడ్డీ రాయితీ నగదు విడుదలయిందని జిల్లా కలెక్టర్ కె. విజయకృష్ణన్ చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. డి.ఆర్.డి.ఎ. పి.డి. బి. అర్జున్ రావు, ఎల్.డి.ఎమ్. కృష్ణానాయక్, డి.ఆర్.డి.ఎ., మెప్మా అధికారులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

కుక్, వార్డెన్ పోస్టులు భర్తీ చేయండి

విశాలాంధ్ర, తెనాలి : రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐయస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ హాస్టల్లో ఆఫీస్ ముందు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా హాస్టల్స్‌నీ ఎఐయస్ఎఫ్ గా సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకున్నారు. శాంతియుతంగా తమ యొక్క నిరసనను అధికారులకి తెలియజేసి వినతి పత్రం అందించారు. వెంటనే హాస్టల్లో ఖాళీగా ఉన్న కుక్, వార్డెన్, కమాడి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. లేని పక్షంలో ఎఐయస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతాం అని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్జి, నగర అధ్యక్షుడు జ్ఞానదీప్, కార్యదర్శి శశి, ఎఐయస్ఎఫ్ నాయకులు నీరజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర, తెనాలి : పట్టణంలో బుధవారం 36వ వార్డులో ప్రభుత్వం నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ వార్డులో ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను శివకుమార్ వివరించారు. భవిష్యత్‌లో ప్రజలకు మేలు చేసే లక్ష్యంతో ప్రభుత్వం కొనసాగుతుందని అందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్, 36వ వార్డు సమన్వయ కర్త గుర్రం హేమలత, వైయస్సార్ సిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No : L74999AP1992PLC014392
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004. © 0863-2223311 e-mail ID : vcil@cranegroup.in, Web: www.cranegroup.in

Dear Shareholder(s),
Subject: Transfer of Dividend (Interim) and respective equity shares of the company in case of Unclaimed Dividend (Interim) in previous 7 (seven) consecutive years to Investor Education and Protection Fund (IEPF).
As our long term valued Shareholder, we would like to inform you that in terms of the provisions of Section 124(5) and other applicable provisions of the Companies Act, 2013 ("the Act") and the Rules framed there under [including any amendment(s) /modification(s) / re-enactment(s) thereof], all Unpaid / Unclaimed Dividend for a period of 7 (seven) consecutive years, are required to be transferred by the Company to the Investor Education and Protection Fund (IEPF) established by the Central Government. Further, Section 124(6) of the Act, read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("the said Rules") require that all Shares in respect of which Dividend has not been paid or claimed for 7 (seven) consecutive years or more, shall also be transferred by the Company to IEPF. Full details of such Unclaimed Dividends are updated by the Company on the website of Ministry of Corporate Affairs (MCA) and on the website of the Company at www.cranegroup.in
Accordingly, the Company is required to transfer to IEPF authority, of all the Equity Shares along with dividend (Interim) against which the Dividend (Interim) for the Financial Year 2015-16 has remained Unclaimed / Unpaid for seven years. Hence the company has to transfer the above said dividend (Interim) and respective shares upon completion of 7 (seven) years since declaration of dividend (Interim) in the F.y 2015-16 i.e., by **Friday, 14th April, 2023** to IEPF. Our records indicate that Dividend against Equity Shares held in your name has remained Unpaid/Unclaimed.
• You are therefore requested, to claim the Unpaid / Unclaimed Dividend due to you by making an application as per attached enclosure immediately to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents, on or before due date, preferably by **Monday, 12th April, 2023.**
• You are requested to note that if the Dividend amounts are not claimed by **Friday, 14th April, 2023**, or such other date, as may be applicable under the law, the Company will be compelled to transfer the Dividend along with respective Equity Shares (whether held in physical or electronic form) to IEPF, without any further notice, by following the due process as provided in the said Rules, which is provided in the said Rules, which is as under:-
(1) If you hold Equity Shares in physical form: Duplicate Share Certificate(s)/Letter of Confirmation will be issued and Equity Shares will be transferred to IEPF. The Original Share Certificate(s) which is registered in your name and is / are held by you will automatically stand cancelled and be deemed non -negotiable.
(2) If you hold Equity Shares in electronic form: Your Demat Account will be debited for the Equity Shares liable to be transferred to IEPF.
However, after the transfer of Equity Shares to IEPF, you may claim from IEPF authority, both Unclaimed Dividend amount(s) and the Equity Shares, by making an online application in the prescribed e-Form IEPF-5 and by sending physical copy of the same duly signed (as per registered specimen signature) along with requisite documents enumerated in the said e-Form IEPF-5 to the Nodal Officer of the Company at its Registered Office for verification of the claim or to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents of the Company, for verification of your claim. We shall send a verification report to IEPF for refund of Unclaimed Dividend amount(s) and transfer of the Equity Shares back to the credit of the concerned Shareholder.
The said Rules and the Application Form (e-Form IEPF-5), as prescribed by the MCA for claiming back the Equity Shares / Unpaid Dividend(s) are available on the website of MCA at www.iepf.gov.in. Please note that no claim shall lie against the Company in respect of Unclaimed Dividend(s) and Equity Shares transferred to IEPF in terms of the said Rules. You are requested to take immediate necessary action, in order to avoid getting your Equity Shares compulsorily transferred to IEPF. The same notice and other related documents are also available on compamy's website **www.cranegroup.in**
Kindly contact the company/our registrar and share transfer agent if you have any queries at the following address/es's:

Company Secretary,
Virat Crane Industries LTD,
D.No:25-18-54, Opp: CBNP Works,
Main Road, Sampath Nagar,
Guntur-522004. Tel No: 0863-2223311.

Bigshare Services Private LTD,
306,3rd Floor, Amruthaville,
Opp:Yasodha Hospital,Somajiguda,
Hyderabad-500082

Date : 11-01-2023
Place : Guntur

For Virat Crane Industries Limited
CS Adi Venkata Rama.R
(Company Secretary & Compliance Officer)

CHANGE OF NAME

I, **VISHNUMULAKALA APPARAO** (Old Name), **S/o. VINAYAKARAO** R/o. Door NO: 17-11-776, First floor, 1/7 Vidya Nagar, Beside Bhavana Enclave Appart ment, Guntur-522007, Guntur District, A.P. Have changed my name to **VISHNU MOLAKALA APPARAO** Hear after my name known as **VISHNU MOLAKALA APPARAO.**

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గురజాల వారి కోర్టు
E.P 51/2020 IN O.S 209/2017

బిట్వీన్ :
ముండ్లపాటి ఆంజనేయులు - D.H.R
మరియు
ఓర్సు వెంకటేశ్వర్లు - J.D.R

పై నంబరు **E.P** నందు **J.D.R**కు చెందిన దిగువ షెడ్యూలు ఆస్తిని ది. **23.01.2023** వ తేదీన వేలం వేయుట ద్వారా **D.H.R** కి రావలసిన బాకీని రాబట్టు టకు కోర్టు వారు నిర్ణయించి నందున వేలం తేదీ **ఉదయం 10.30** గంటలకు వేలం పాటలో పాల్గొన దలచిన వారు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై కోర్టు వారి షరతులకు లోబడి వేలం పాటలో పాల్గొనగలరు.

షెడ్యూలు : గుంటూరు జిల్లా, సరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల ఎస్.ఆర్.ఓ. లిమిట్స్, గంగిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ, మాచవరం గ్రామంలో డి. **నెంబర్ : 284** నందు **ఎక.8-40** సెంట్లలో ఎక **1-50** సెంట్ల నేరీ మేరక భూమికి **హద్దులు : తూర్పు :** గుదె వెంకటేశ్వర్లు భూమి **దక్షిణం :** ఓర్సు నాగభూషణం భూమి **పడమర :** బత్తుల ఎల్లమంద భూమి **ఉత్తరం :** డి.హెచ్.ఆర్ భూమి
వేలం తేదీ : **23-01-2023.**
డి.హెచ్.ఆర్ విలువ : **7,00,000/-**
అమీనా విలువ : **12,00,000/-**

చల్లా రామిరెడ్డి,
ఎన్.శ్యామలాదేవి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు
సెల్ నెంబర్ : 9441409796.

ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, తాడేపల్లి గ్రామము, సీతానగరం, కె.యల్.రావు కాలనీ, డోర్ నెం.13-683 కాపురస్థుడు అద్దేపల్లి క్రిష్టాఫర్ గారి కుమారుడు అద్దేపల్లి రంజిత్ కుమార్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ది.24-12-2020సం॥లో అద్దేపల్లి క్రిష్టాఫర్ తండ్రి జాన్ మరియు అద్దేపల్లి క్రిష్టాఫర్ గారి కుమార్తె మరియు భవనాసి సుధీర్ బాబు గారి భార్య భవనాసి దీప గార్ల ద్వారా షెడ్యూలు దాఖలాస్థిని దాఖలు పొంది, గుంటూరు జిల్లా అమృతలూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 1871/2020 గా రిజిష్టరు కాబడిన స్థిరాస్తి దాఖలు దస్తావేజు ద్వారా సర్వసంపూర్ణ హక్కులతో స్వాధీనం కాబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు ఖరారు అగ్రిమెంట్ చేసుకొనియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ జప్తులు, ఇంజక్షన్లు, తనఖాలు, దీర్ఘకాలిక లీజులు కోర్టు బాకీలు మనోవర్తి, బాగా లబ్ధి తగాయిదాలు ఏవిధమైన ఆక్షేపణలు వున్న యెడల ఈ ప్రకటన తేది లగాయితు 7 రోజుల లోపు ఈ దిగువ చిరునామాకు లిఖితపూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా తెలియజేయగలరు. లేని యెడల ఈదిగువ దాఖలా ఆస్తిని నిష్పేచి ఆస్తిగా పరిగణించి నా క్లయింటు సక్రమమైన దస్తావేజు పొందగలరు. గడువు తర్వాత వచ్చిన ఎట్టి ఆక్షేపణలు నా క్లయింటును గానీ షెడ్యూలు ఆస్తిని గాని, బైండు చేయజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు : గుంటూరు డి. తెనాలి ఆ.డి. అమృతలూరు సబ్‌డి. అమృతలూరు మండలం 1871/2020 ద్వారా సంక్రమించిన మూల్పూరు గ్రామం బాపతు డి.నెం.214-6రు య.0.21 ట్ల వింజుమలె డోర్ నెం.4-97రు, అసెస్మెంట్ నెం.697రు గల నివేశన స్థలము అందలి ఆర్.సి.సి.డాబా వగైరాలతో సహా **హద్దులు : తూర్పు :** ఆర్.అండ్.బి.రోడ్డు హద్దు 64 లింకులు **దక్షిణం :** గల్లీ హద్దు 80 లింకులు **పడమర :** తెనాలి దావీదు గారి ఆస్థి హద్దు 64 లింకులు, **ఉత్తరం :** శృంగార పాటి ఆశీర్వాదము గారి ఆస్థి హద్దు 80 లింకులు

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 247.82 లు లేక చ.మీ 207.20 గల నివేశనస్థలము అందలి కట్టుబడి విస్తీర్ణము గల ఆర్.సి.సి. డాబా

ఆక్షేపణలు పంపవలసిన చిరునామా
ఏటుకూరి మధుమూర్తి బి.ఎ.బి.ఎల్.,
న్యాయవాది డోర్ నెం.8-98(ఎ)
పెనుమాక (వి) తాడేపల్లి (ఎం)
గుంటూరు జిల్లా,
సెల్ : 9392123537

గుడ్ షెఫర్డ్‌లో సంక్రాంతి...

విశాలాంధ్ర, వినుకొండ: గుడ్ షెఫర్డ్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు సంస్కృతికి అద్దం పట్టేలా నిర్వహించారు. డైరెక్టర్ డాక్టర్ జి.ఇన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రాముఖ్యత పొందిన పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటని తెలియజేశారు. బాలికలకు ముగ్గుల పోటీ బాలురకు పతంగుల ఎగరవేత మరి మహిళలు పొంగళ్ళు వండి తయారు చేయటం లాంటి కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు. సంస్కృతి అంటే ఏంటో తెలియజేయాలన్న ఉద్దేశంతో సంక్రాంతి పండుగను జరపటం జరిగిందన్నారు. ప్రిన్సిపల్ జి సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

14 కోన ట్రస్ట్...సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - బాపట్ల : ఈనెల 14న గుంటూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న ఏబిఎమ్ గ్రౌండ్లో సంక్రాంతి వేడుకలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం సంక్రాంతి సంబరాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ తెలుగు సంస్కృతిక సాంప్రదాయాల మేళవింపుతో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం భోగిమంటలతో ప్రారంభమయ్యే వేడుక ధాన్యలక్ష్మీపూజ, పొంగలి నైవైద్యా లతో ప్రారంభమయ్యే ఈ సంబరాలలో భాగంగా పశుప్రదర్శన, ఉత్తమ రైతులను గౌరవించే కార్యక్రమం జరుగుతుందన్నారు. మెగా మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ సినీగాయకులు. యశస్వీ, సింహ, జయంత్, శ్రీరామచంద్రలతో పాటు అధితి భావరాజు, హారిక నారాయణన్, కీర్తనశర్మ, మనీషాయర్రబాతినలు పాల్గొని గీతాలు ఆలపిస్తారన్నారు. జబర్దస్త్ చమ్మక్ చంద్ర టీమ్ ప్రదర్శన జరుగుతుందన్నారు. నరాలశెట్టి ప్రకాశరావు, జోగి రాజా, మండే విజయ్ కుమార్ ,అడె చంద్ తదితరులు ఉన్నారు.

GENERAL NOTICE
IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR
I.P. No. 77 / 2022

Between:-
Thummala Venkata Lakshmi W/o. Siva Gangadhara Rao, residing at Jayamastu Enclave,4/3 Vidya Nagar, Guntur city ....Petitioner

AND

01) Lekkala Bhanu Prakash S/o.Venkateswara Reddy, R/o.Teja Grand, 1st lane, Vidya Nagar, Opp. to Little Flower School, Guntur city, 02) Chilakala Chandrika, W/o.Gopi Krishna, R/o. Flat No. 402, Jayamasthu Enclave, 4/3, Vidya nagar, Guntur city, 03) Guduru Ramesh Kumar, S/o. Sambasiva Rao, R/o Flat No. 404, Sabari Towers. 7/1, Chandra Mouli Nagar, Guntur city, 04) Guduru Aruna W/o. Ramesh Kumar, R/o. Flat No. 404, Sabari Towers, 7/1, Chandra Mouli Nagar, Guntur city, 05) Eemani Koti Reddy, S/o. Sambi Reddy, R/o. Srinivasam Apartment, at the last of 4/3 Vidya Nagar, Guntur city, 06) Boddu Visweswara Rao, R/o. 9 lane, Opposite to Satya Computers, Mutyala Reddy Nagar, Guntur city, 07) Challa Srihari Reddy S/o. Venkata Reddy, R/o. Jayamasthu Enclave, 4/3, Vidya Nagar, Guntur city, 08) Gadde Prasanthi W/o. late Ravi, R/o. Door No. 6-115, Chintapallipadu village and post, Vatticherukuru Mandal, Guntur District, 09) Raavipati Siva Satyanarayana R/o. Vijaya Residency, First Floor, LIC Colony, Maruthi Nagar, Guntur city, 10) Pyneni Thirumala Devi W/o. Parmeswara Rao, R/o. Door No. 8-13, Lemallepadu village, Vatticherukuru Mandal, Guntur District, 11) Muppalla Sridevi W/o. Raghavaiah, R/o. Door No. 44-22/A, Vallabharaopalem village and post, Ponnuru Mandal, Guntur District, 12) Muppalla Raghavaiah S/o. Seshaiah, R/o. Door No. 44-22/A Vallabharaopalem village and post, Ponnuru Mandal, Guntur District, 13) Sakkurthi Subba Rao S/o. Rosaiah, R/o. Door No. 2-4-5, Flat No. 201, Satya Slims, 2nd lane, Stambalagaruvu, Guntur city, 14) Nimmagadda Naga Mahesh S/o. Sambsiva Rao, Driver, R/o. Door No.31-178, Garapadu village and post, Vatticherukukru Mandal, Guntur District, 15) Pydipalli Kutumba Rao S/o. Basavaiah, R/o Door No.6-50-24, MIG, Housing Board, Nallapadu Road, Guntur city, 16) Pydipalli Atchamamba W/o. Kutumba Rao, R/o. Door No.6-50-24, MIG, Housing Board, Nallapadu Road, Guntur city. 17) Nimmagadda Subbayamma W/o Subba Rao, R/o Door No. 31-176, Garapadu village and post, Vatticherukukru Mandal, Guntur District, 18) Neppalli Koteswara Rao S/o. Hari Babu, R/o. Door No. 19-113, Rajupalem village and post, Pedanandipadu Mandal, Guntur District. 19) Maddineni Dhruva Kumar R/o. Door No. 7-31-71, 2nd lane. Nehru Nagar, Guntur city, 20) Maddineni Saraswathi W/o. Dhruva Kumar, R/o Door No. 7-31-71, 2 lane, Nehru Nagar, Guntur city, 21) Maddineni Naga Mani W/o. Devendra Kumar, R/o. Door No. 7-31-71, 2 lane, Nehru Nagar, Guntur city, 22) Krotha Chempavali W/o. Subba Rao, R/o. Door No. 32-112, Garapadu village and post, Vatticherukuru Mandal, Guntur District, 23) Pothakamuri Srinivasa Rao S/o. Hanumantha Rao, R/o. Flat No. 302, Jayamasthu Enclave, 4/3, Vidya Nagar, Guntur city, 24) Pothakamuri Saidamma W/o. Srinivasa Rao, R/o. Flat No. 302, Jayamasthu Enclave, 4/3, Vidya Nagar, Guntur city, 25) Balli Chalapathi Rao S/o. Appalanaidu. R/o.Ravindra Water Plant, Aditya Apartment Road, Perecharla Centre, Medikonduru Mandal, Guntur District. 26) Balaka Rama Rao S/o Bala Murthy, R/o. Door No. 6-12-14, Nandigam village and post, Tekkalli Mandal, Srikakulam District, 27)Muvva Venkateswarlu S/o.Suraiah, R/o. Door No. 11-132, Ravipadu village, Prathipadu Mandal, Guntur District, 28) Krotha Krishna Mohan S/o. Subba Rao, Ex Army, R/o Yaganti Emerald, 8/3, Syamala Nagar, Guntur city, 29) Dasari Amarnadh S/o. Venkata Chalapati Rao, R/o. Door No. 6-24-18, Opp. Road to Abdul Kalam Shaadi Khana, Pattabhipuram, Syamala Nagar, Guntur city, 30) Thalluri Sankara Rao R/o. Door No. 12-132, Balamarthi village, H/o. Krosuru, Atchampet Mandal, Guntur District. 31) Mallampati Vijaya Lakshmi W/o Sanjeeva Reddy, R/o. Door No. 18-117, Inturu village, Amarthaluru Mandal, Guntur District. 32)Akkala Kalyani W/o. Rama Krishna Reddy, R/o. Door No. 8-16-35, Seetharama Township, Nallapadu Road, Guntur city, 33) Akkala Rama Krishna Reddy R/o Door No. 8-16-35, Seetharama Township, Nallapadu Road, Guntur city, 34) Balineni Hymavathi W/o. Sankara Reddy, R/o.Door No. 6-50-38, Seetharama Township, Housing Board, Nallapadu, Guntur city, 35) Balineni Sankara Reddy R/o Door No. 6-50-38, Seetharama Township, Housing Board, Nallapadu, Guntur city. 36) Vajrala Lalitha W/o. Venkata Reddy, R/o. Door No.12-132, Opp, Road to SBI, Perecharla Centre, Perecharla, Medikonduru Mandal, Guntur District,37)Vajrala Subba Reddy S/o.Venkata Reddy. R/o. Door No. 12-141, Opp, Road to SBI, Perecharla Centre, Perecharla, Medikonduru Mandal, Guntur District, 38) Pothula Siva Parvathi W/o. Seshagiri Rao, R/o.Door No. 3-5-8, Sainagar, Ponnuru town, Guntur District-522 124, 39) Chava Siva Chandra Mouli S/o. Pitchaiah, R/o. Door No. 9-112, Konuru post, Atchampet Mandal, Palnadu District, 40) Chinnam Naga Malleswari W/o. Ramanjaneyulu, R/o.Door No.31-81, Garapadu village and post, Vatticherukuru Mandal, Guntur District, 41)Chinnam Satish S/o. Ramanjaneyulu, R/o. Door No. 31-81, Garapadu village and post. Vatticherukuru Mandal, Guntur District 42) Konuri Bhagya Lakshmi W/o. Sankara Rao, R/o. Door No. 112-16, Bhiminenivaripalem, Medikonduru Mandal, Guntur District, 43) Muppalla Kota Kumari,W/o.Venkata Rao, Door No. 31-79, Garapadu village and post, Vatticherukuru Mandal, Guntur District. 44) Dodda Ramulamma W/o. Bulliah, R/o. Door No.11-168, Nallamothuvaripalem village and post, Karlapalem Mandal, Bapatla District. 45) Chennupati Lakshmi W/o. Veeraiah, Hindu, aged about 49 years, R/o. Door No. 12-139, Tummala Appa Rao lane, Perecharla Centre, Medikondur Mandal, Guntur District, 46) Nallagorla Pitchaiah R/o. Door No. 12-136, Tummala Appa Rao lane, Perecharla Centre, Medikondur Mandal, Guntur District, 47)Aarumalla Madhuri W/o. Veerendra Kumar, R/o, Door No. 31-91, Garapadu village and post, Vatticherukuru Mandal, Guntur District. 48) Aarumalla Veerendra Kumar, S/o. Venkateswar Reddy, R/o. Door No. 31-91, Garapadu village and post, Vatticherukuru Mandal, Guntur District, 49) Bhavanam Venkata Reddy S/o. Venkateswara Reddy, R/o. Door No. 31-90, Garapadu village and post, Vatticherukuru Mandal, Guntur District, 50) Thopuri Sankara Rao S/o.Subba Rao, R/o. Door No. 118-131, Prathipadu village and Mandal, Guntur District, 51) Thopuri Krishna Kumari W/o. Sankara Rao, R/o. Door No. 118-131, Prathipadu village and Mandal, Guntur District, 52) Muvva Siva Kumari W/o. Rosaiah, R/o. Door No. 110-31-1118./A/1,Gajula Ramaram, Khuthbollapur Mandal, RR District, Telangana. 53) Muvva Bulli Veeraiah S/o. Rosaiah, R/o. Door No.110-31-1118./A/1,Gajula Ramaram, Khuthbollapur Mandal, RR District, Telangana, 54) Paruchuri Kamala Devi W/o. Venkateswara Rao, R/o. Door No. 8-10-31, 11th ward, Repalle post and Mandal, Bapatla District, 55) Paruchuri Ravi Chandra S/o. Venkateswara Rao, R/o. Door No. 8-10-31, 11th ward, Repalle post and Mandal, Bapatla District, 56) Paruchuri Vamsi Krishna S/o. Venkateswara Rao, R/o. Door No. 8-10-31, 11th ward, Repalle post and Mandal, Bapatla District, 57) Jampani Vijayamma W/o. Sai, R/o. Door No. 12-142, Opp. Road to Saibaba Temple, Sai Nagar, Perecharla Mandal, Medikonduru Mandal, Guntur District, 58) Jampani Sai R/o. Door No. 12-142, Opp. Road to Saibaba Temple, Sai Nagar, Perecharla Mandal, Medikonduru Mandal, Guntur District, 59) Gorijala Venkayamma W/o. Chennakesava Rao, R/o. Door No. 118-117/A, Ananthavaram village, Thulluru Mandal, Guntur District, 60) Gorijala Srinivasa Gandhi S/o. Chennakesava Rao, R/o. Door No.118-117/A, Ananthavaram village, Thulluru Mandal, Guntur District, 61) Kommineni Koteswara Rao R/o. Door No. 118-121, Ananthavaram village, Thulluru Mandal, Guntur District, 62) Kommineni Jaya W/o Koteswara Rao, R/o. Door No. 118-121, Ananthavaram village, Thulluru Mandal, Guntur District, 63) Kolla Purnachand S/o. Sambaiah, R/o. 2nd floor, Rakesh Grand, Near Little Flower School, 1st lane, Vidya Nagar, Guntur city, 64) Kolla Sandhya W/o. Purnachand, R/o. 2nd floor, Rakesh Grand, Near Little Flower School, 1 lane, Vidya Nagar, Guntur city, 65) Chekkirala Krishna R/o. Flat No. 403, Jayamasthu Enclave, 4/3, Vidya Nagar, Guntur city, 66) Chekkirala Padmavathi W/o. Krishna, R/o. Flat No. 403, Jayamasthu Enclave, 4/3, Vidya Nagar, Gutur city, 67) Alapati Anjaneya Prasad R/o. Flat No. 301, Karthikeya Enclave, Pragathi Nagar, Turakapalem Road, Palakaluru, Guntur-522 009, 68) Sakkurthi Sambasiva Rao S/o.Veeraiah,R/o.Door No. 31-89, Garapadu village, Vatticherukuru Mandal, Guntur District, 69) Sakkurthi Adinarayana Rao S/o. Sambasiva Rao, R/o. Door No. 31-89, Garapadu village, Vatticherukuru Mandal, Guntur District, 70) Sakkurthi Sailaja W/o. Adinarayana Rao, R/o Door No. 31-89, Garapadu village, Vatticherukuru Mandal, Guntur District, 71) Pendyala Manohari W/o. Koteswara Rao, R/o. Door No. 11-18-32, Dhulipalla village, Sattenapalli Mandal, Palnadu District. 72) Pendyala Koteswara Rao R/o. Door No. 11-1-32, Dhulipalla village, Sattenapalli Mandal, Palnadu District. 73) Anumala Ranga Reddy R/o. Door No. 10-12-22, 2nd lane, Chaitanyapuri, Guntur city, 74) Nimmagadda Hari Babu S/o. Pulla Rao, R/o. Door No. 18-112, Phanidaram village, Sattenapalli Mandal, Palnadu District, 75) Pathipati Rajya Lakshmi W/o. Srinivasa Rao, R/o. 2nd Floor, Gowthami Enclave, Opp. Sriram Apartment, Bhavannarayanapet, Vidya Nagar, Ponnuru town and Mandal, Guntur District. 76) Pathipati Seetharam S/o. Srinivasa Rao, R/o. 2nd Floor, Gowthami Enclave, Opp. Sriram Apartment, Bhavannarayanapet, Vidya Nagar, Ponnuru town and Mandal, Guntur District.,77)Kalluri Pedda Nageswara Rao, R/o.2nd Floor, Gowthami Enclave, Opp. Sriram Apartment, Bhavannarayanapet, Vidya Nagar, Ponnuru town and Mandal, Guntur District, 78) Kalluri Srinivasa Rao, S/o.Pedda Nageswara Rao, R/o.2nd Floor, Gowthami Enclave, Opp. Sriram Apartment, Bhavannarayanapet, Vidya Nagar, Ponnuru town and Mandal, Guntur District. 79) Ponuganti Veera Brahmam,R/o. Door No. 12-143, Fadiq Road, Narasaraopet Road, Perecharla Centre, Medikonduru Mandal, Guntur District. 80) A.Gandhi S/o. not known to the Petitioner, Ex.Army, R/o. Door No. 12-144, Besides Saibaba Temple Road, Sattenapalli Road, Perecharla Centre, Medikonduru Mandal, Guntur District, 81) Ravipati Appa Rao S/o. Kotaiah, R/o. Flat No. 202, Harika Homes, 3/2 Vidya Nagar, Guntur city, 82) Dr. Thota Ravi Prasad R/o. 3rd lane, Syamala Nagar main Road, near Santhosimatha Temple and NCC Office, Syamala Nagar, Guntur city, 83) Parimi Nageswara Rao S/o. Venkaiah, R/o. Door No. 31-68, Garapadu village, Vatticherukuru Mandal, Guntur District, 84) Parimi Uma Maheswara Rao S/o. Rama Rao, R/o. Door No. 31-68, Garapadu village, Vatticherukuru Mandal, Guntur District, 85) Challa Bhargavi W/o. Narasimha Rao, R/o.Door No. 118-176/1, Pallempalli village, Veerlapadu Mandal, NTR District. 86) Shaik Mohiddin, Basha S/o. Karimulla, R/o. Door No. 118-11-112/1/A, Santhi Nagar, Pathancheruvu, Hyderabad. Telangana-502319, 87)Shaik Mohiddin Bi W/o. Mohiddin Basha, R/o. Door No. 118-11-112/1/A, Santhi Nagar, Pathancheruvu, Hyderabad. Telangana-502319, 88) Lakshmi Koteswara Rao S/o. Sambaiah, R/o. Door No. 19-20-52/B, Near Railway Track, Prakash Nagar, Narasaraopet, Guntur District, 89) Balli Rani W/o. Chalapathi Rao, R/o. Door No. 12-145, Ravindra Babu Water Plant, Perecharla Centre, Perecharla Medikonduru Mandal, Guntur District. 90) Ramineni Ranjith S/o. Venkateswara Rao, R/o. Door No. 172-121, Koyavaripalem village and post, Prathipadu Mandal, Guntur District. 91) Ramineni Bala Krishna S/o Venkateswara Rao, R/o. Door No. 172-121, Koyavaripalem village and post, Prathipadu Mandal, Guntur District. 92) Chennupati Rambabu S/o Srinivasa Rao, R/o. Rakesh Grand Apartment, 1st lane, Vidya Nagar, Near Little Flower School, Guntur, 93) S. Latha W/o. Nageswara Rao, R/o. Door No. 12-128, Narasaraopet Road, Gali Hanumantha Rao Road, Perecharla Centre, Perecharla, Medikonduru Mandal, Guntur District. 94) Chinnam Chiranjeevi S/o Satyanarayana, R/o. Door No.12-118, Narasaraopet Road, Gali Hanumantha Rao Road, Perecharla Centre, Perecharla, Medikonduru Mandal, Guntur District. 95) R. Srinivas S/o. Rama Rao, R/o. Door No.6-35-32, Near JKC College, near Indian Bank Regional Office, Guntur. 96) P. Eswaramma W/o. Koteswara Rao, R/o. Door No.13-112, Behind Anjaneya Swamy Temple, Perecharla Donka, Perecharla Centre, Medikonduru Mandal, Guntur District. 97) K. Nageswara Rao S/o. Krishna Murthy, R/o. Door No.7-13-52, 7/1, Chandra Mouli Nagar, Guntur. 98) Kolla Sandhya W/o. Purnachand, R/o. Flat No. 201, Rakesh Grand Apartment, 1st lane, Vidya Nagar, Near Little Flower School, Guntur, 99) Thummala Katyayani W/o. Appa Rao, R/o. Door No. 12-131, Narasarapet Road, Perecharla village and post, Medikonduru Mandal, Guntur District. 100) Jampani Sailatha W/o. Koteswara Rao, R/o. Door No. 12-117, Opposite Road to Saibaba Temple, Perecharla Centre and post, Medikonduru Mandal, Guntur District, 101) Upputuri Rama Kumar S/o. Srinivasa Rao, R/o. Door No. 12-108, Opposite Road to Saibaba Temple, Perecharla Centre and post, Medikonduru Mandal, Guntur District, 102) Maguluri Kukkanati S/o. Venkateswara Rao, R/o. Door No.6-70-118, 1st lane, Mallareddy Nagar, Guntur city, Guntur District. 103) Official Receiver, District Court Complex, Guntur. ... Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.ని దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.27-01-2023**కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥**10.30** ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : **27-01-2023.**

గంగరాజు జగదీశచంద్రబాబు, న్యాయవాది, 5-50-24ఏ, 6/14, బ్రాడీపేట, గుంటూరు.

14, 15 తేదీలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు : అద్భుతమైన సీరియల్స్, సూపర్ హిట్ కార్యక్రమాలు, సినిమాలతో తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న జీ తెలుగు ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందించబోతోంది. దీనిలో భాగంగా ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుంది. టీవీ స్టార్స్‌తో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి, శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్‌లతో అలరించనున్నారు. అంతేకాకుండా ఆహ్లాదకరమైన గేములు అలరించనున్నాయి. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు, జీ కుటుంబ సభ్యుల ఆటాపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించనున్నాయి. సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా క్యూట్, బబ్లీ మృణాల్ ఠాకూర్ హాజరుకానున్నారు. సంబరాల్లో భాగంగా టీవీ స్టార్స్‌ను రెండు టీములుగా విభజించనున్నారు. ఈ రెండు టీములకు హరిత, అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించనున్నారు. ఇక రెండో భాగం 15న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుంది. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయి.

13 నుంచి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-మంగళగిరి : నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు యువత ఆధ్వర్యంలో మంగళగిరి ప్రీమియర్ లీగ్ పేరిట ఈ నెల 13 నుంచి మంగళగిరి సీకే హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న క్రికెట్ మ్యాచ్లకు సంబంధించి పాల్గొననున్న జట్ల మధ్య నిర్వహించనున్న మ్యాచ్‌కు బుధవారం నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలోని డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ నందు టీడీపీ నాయకులు, టీం సభ్యుల సమక్షంలో డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు టీం కెప్టెన్లకు మ్యాచ్‌లో అనుసరించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. ఏ జట్టుతో వారు తలపడనున్నారో, వారి సమక్షంలోనే లాటరీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ మంగళగిరి క్రీడా చరిత్రలో ఎన్నడు జరగని విధంగా 48టీంలతో మంగళగిరి ప్రీమియర్ లీగ్ అతి పెద్ద క్రికెట్ టోర్నమెంట్‌గా నిలిచిందన్నారు.మంగళగిరి నియోజకవర్గ యువకులలో ఉత్తేజాన్ని నింపేందుకే మంగళగిరి ప్రీమియర్ లీగ్ పోటీలు అన్నారు. విజేతగా నిలిచిన మొదటి జట్టుకు లక్ష రూపాయలు, రెండవ జట్టుకు 50 వేల రూపాయలు, మూడవ జట్టుకు 25 వేల రూపాయలు బహుమతిగా అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్ళూరు పీహెచ్‌సీ ఇన్‌ఛార్జ్ వైద్యాధికారిణిగా డాక్టర్ సిరి చందన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండలంలోని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా పని చేస్తున్న డాక్టర్ ప్రియాంక రెండు నెలలు సెలవుపై వెళ్లారు. వారి స్థానంలో పల్నాడు జిల్లా డీఎం అండ్ హెచ్‌ఓ ఆఫీస్ నుంచి ఎం. సిరి చందన డిప్యూటేషన్‌పై వచ్చి 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెరుగైన వైద్యాన్ని ప్రజలందరికీ అందేవిధంగా కృషి చేస్తానన్నారు.

వెనిగండ్లలో రిజిస్ట్రేషన్లను కొనసాగించాలి

విశాలాంధ్ర-గుంటూరు : పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో 2004 నుంచి నిలిపివేసిన రిజిస్ట్రేషన్లను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీలు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 25.06 ఎకరాల భూమిలో వంద సంవత్సరాలుగా ఇళ్ళు నిర్మించుకుని, ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లిస్తున్నారని అన్నారు. భూమిలోని ఆయా సర్వే నెంబర్లకు సంబంధించి 2004 సంవత్సరం నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం జరిగిందన్నారు. అప్పటివరకు కొనుగోలు, అమ్మకాలు జరుగుతున్న భూమికి అకస్మాత్తుగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఇళ్ళు కట్టుకుని నివశిస్తున్న వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కలెక్టర్‌కు వివరించారు. రిజిస్ట్రేషన్లు ఎందుకు నిలుపుదల చేశారో తెలియదని, ఈ విషయాన్ని దేవదాయ శాఖ అధికారులు, తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని తెలిపారు. ఈ సమస్యను పరిశీలించి భూమిని ప్రొహిబిటెడ్ ప్రాపర్టీస్ లిస్టు నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.విఠల్ రెడ్డి, మున్నంగి కోటిరెడ్డి, అన్నపురెడ్డి గంగాధర్ రెడ్డి, జొన్నలగడ్డ పాల్గొన్నారు.

లాంలో ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర-తాడికొండ : లాం గ్రామానికి చెందిన కొందరు ప్రబుద్ధులు ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమణలు కొనసాగిస్తున్నారు. జొన్నలగడ్డ అడ్డరోడ్డు సమీపంలో విజ్ఞాన సైన్స్ కళాశాల ఎదురుగా కొందరు దుకాణాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దుకాణాలు ఏర్పాటు చేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. సైన్స్ కళాశాల యాజమాన్యం నుంచి పోలీసులకు పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో బుధవారం వాటిని తొలగించారు.

ఎస్టీయూ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-పెదనందిపాడు : ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు ఎస్టీయూ చేస్తున్న సేవలు అభినందనీయమని పెదనందిపాడు తహశీల్దార్ షేక్ మహబూబ్ సుభాని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ), పెదనందిపాడు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెదనందిపాడు మండల తహశీల్దార్ షేక్ మహబూబ్ సుభానిని కలిసి ఎస్టీయూ డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్లను అందజేసి నూతన సంవత్సరం, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి.బాలసుబ్రమణ్యం కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ పెదనందిపాడు మండల శాఖ అధ్యక్షులు తుపాకుల వాసు, గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా కలకండ ఆంధ్రేయ్య

విశాలాంధ్ర-గురజాల : దాచేపల్లి మార్కెట్ యార్డ్ నూతన ఛైర్మన్ కలకండ ఆంధ్రేయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి విడుదల చేసిన అధికారిక ప్రకటనలో దాచేపల్లి మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా కలకండ ఆంధ్రేయ్య, వైస్ ఛైర్మన్‌గా బీసీ వర్గానికి చెందిన తగ్గుళ్ళ పిచ్చయ్య, 18 మంది సభ్యుల పేర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కలకండ ఆంధ్రయ్య మాట్లాడుతూ ఎస్సీ సామాజికవర్గమైన నన్ను దాచేపల్లి-గురజాల మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా ఎన్నిక చేయటం పట్ల గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు కృషిచేసిన నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ టీజీవి కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. యార్డ్ ఛైర్మన్‌గా ఆంధ్రేయ్య ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు.

రాఘవులు మృతికి ముప్పాళ్ళ సంతాపం

విశాలాంధ్ర, గుంటూరు: సీపీఐ నాయకుడు రాఘవులు మృతికి ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రాఘవులు (ఫైల్ ఫోటో)

జీవో 1 రద్దు చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసుకునే బహిరంగ సభలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం. 1 తక్షణమే రద్దు చేయాలని వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ముక్తకంఠంతో నినదించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే జీవో నెంబర్ 1 తక్షణమే రద్దు చేయాలని నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అధ్యక్షతన బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కందుకూరు గుంటూరులో జరిగిన సంఘటన సాకుగా చూపి ఈ అప్రజాస్వామిక జీవో నెంబర్ 1 తీసుకురావడం దారుణం అన్నారు.

సిపిఎం నాయకులు గోపాలరావు మాట్లాడుతూ ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పని చేశారని, వారందరూ ప్రతిపక్ష నాయకులను గౌరవించారని, వారిచ్చే సలహాలు తీసుకునే వారిని గుర్తు చేశారు. రాజకీయాలు పక్కన పెట్టి ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించి పోరాటం చేయాలన్నారు. జై భీమ్ భారత్ పార్టీ నాయకులు గోదా జాన్ పాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1 పై న్యాయ పోరాటం చేయాలని వైసీపీ ప్రభుత్వంలో అధికారులు జగన్ చెప్పుచేతులలో బొమ్మలుగా మారారని ఆరోపించారు. ఎంఐఎం పార్టీ జిల్లా నాయకులు మస్తాన్వలి మాట్లాడుతూ ఈ చీకటి జీవో రద్దు అయ్యేంతవరకు కూడా కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మర్రివేముల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా ఇలాంటి చీకటి జీవో 1ను తీసుకువచ్చి ప్రజా ఉద్యమాలు అడ్డుకోవాలనుకోవడం హేయమైన చర్య అని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నియోజకవర్గ స్థాయిలో అందర్నీ కలుపుకొని ఈ జీవో రద్దు అయ్యే వరకు పోరాడాలని సూచించారు. అలాగే భోగి పండగ రోజు 14వ తేదీ ఉదయం ఐదు గంటలకు ఈ జీవో నెంబర్ 1 కాపీలను దగ్ధం చేయాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య, శేఖరు, బాలు, మస్తాన్వలి, బీఎస్పీ పార్టీ నాయకులు కిషోర్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆంజనేయ నాయక్, బి శివకుమారి, కామినేని రామారావు, ఎంఐఎం నాయకులు కరీముల్లా, మౌలాలి, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి గుండాల హర్ష, సామేలు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలలో మెరుగైన మౌలిక సదుపాయాలకు కృషి

విశాలాంధ్ర-పొన్నూరు : విద్య, వైద్య రంగాలలో మెరుగైన సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ పనిచేస్తున్నదని 3150 డిస్ట్రిక్ట్ రోటరీ గవర్నర్ టి.రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పొన్నూరు రోటరీ క్లబ్ సందర్శనలో భాగంగా మంగళవారం ఆయన పొన్నూరు విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన పొన్నూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు బి.రామారావు అధ్యక్షతన నిడుబ్రోలులో పాములపాటి రవీంద్రనాథ్ ఇంటిలో జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా అనంతరం రోటరీ క్లబ్ వైద్యరంగంపై ప్రధానమైన దృష్టి సారించి పనిచేస్తున్నదన్నారు. రోటరీ ఫౌండేషన్‌కు ఇతోధికంగా నిధులు అందించడం ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేయాలని సభ్యులను కోరారు. పొన్నూరు రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. రోటరీ సేవలను గుర్తించి రోటరీ క్లబ్‌లో సభ్యత్వాన్ని తీసుకున్న ముగ్గురు సభ్యులను ఆయన ఇండక్షన్ చేసి సభకు పరిచయం చేశారు. రోటరీ క్లబ్ నూతన భవన నిర్మాణానికి స్థలదాత అయిన కొసరాజు సత్యనారాయణను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ ఫౌండేషన్‌కు పొన్నూరు క్లబ్ సభ్యులు డొనేషన్లు అందజేశారు. ఓ బదిరునికి శ్రవణ యంత్రాన్ని ఆయన అందజేశారు. అనంతరం పాములపాటి రవీంద్రనాథ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కె.అంకినీడు ప్రసాద్, అమరేంద్రనాథ్, కె.ఆంజనేయులు, ఎం.ఆదిశేషు, జి.రాధాకృష్ణ, ఎస్.బాలకృష్ణ, తోట భాను, బీవీ చౌదరి, జీఎంఎస్ గుప్తా, షేక్ జానీ బేగ్, ఎంఎం కుదుస్, ఎన్.మేఘనాథ్, డాక్టర్ మురళీధర్ రావు, ప్రదీప్, డాక్టర్ రవి, రాకేష్ దేవ్, రాజేంద్ర చౌదరి, కె.రామకృష్ణ, బి.శ్రీనివాస్ రావు, డాక్టర్ కె.శ్రీకాంత్, ఎస్.రమేష్, ఏ.వెంకటేశ్వరరావు, మహమ్మద్ జిలాని, వెలగా వెంకటేశ్వరరావు, సుకుమార్, ఇన్నర్ వీల్ సభ్యులు ఎన్ఎస్ఎన్ బ్రాహ్మణి, బి.రవి కుమారి, అరుణ, నిర్మలాదేవి, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరాలపై నిఘా

విశాలాంధ్ర-బాపట్ల : జిల్లాలో కోడిపందాలు జూదం ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో గతంలో కోడిపందాలు నిర్వహించి ప్రస్తుతం ఏ ప్రదేశాలలో నిర్వహించటానికి అవకాశం ఉందో ఆ ప్రదేశాలను గుర్తించామన్నారు. అవసరమైన కోడికత్తులను సరఫరా చేసే వారిపై తయారు చేయటకు అవకాశం ఉన్న స్థావరాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గతంలో కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన వారిని మరలా కోడిపందాలు పాల్గొనకుండా 968 మందిపై బైండోవర్ చేయటం జరిగిందని తెలిపారు. పండుగల సందర్భంగా జిల్లాలో ఎవరైన కోడిపందాలు, పేకాట, ఇతర అసాంఘిక కార్యకకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బైండోవర్ చేసిన తర్వాత కూడా తీరు మార్చుకోకపోతే న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత సమాజంలో పండుగ సమయంలో ప్రజలంతా సాంప్రదాయ క్రీడలను వదిలి అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన పేకాట, కోడిపందాలు వంటి వాటిలో పాల్గొని వారి విలువైన ధనాన్ని పోగొట్టుకొని ఆర్థికంగా నష్టపోతున్నారని, వీటి కారణంగా కుటుంబాలలో వివాదాలు తలెత్తి కుటుంబ వ్యవస్థ చిన్నభిన్నమౌతుందన్నారు. సంక్రాంతికి సాంప్రదాయ క్రీడలలో పాల్గొనాలని ఆయన కోరారు.

కోడికత్తుల తయారీ స్థావరంపై దాడి

విశాలాంధ్ర-బాపట్ల : ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పట్టణ పోలీసులు కోడికత్తుల తయారీ స్థావరంపై బుధవారం దాడి చేశారు. పట్టణ సీఐ పి.కృష్ణయ్య, ఎస్సై షేక్ మహ్మద్ రఫీ సిబ్బందితో కలిసి ఇస్లాంపేటలో కోడికత్తులు తయారు చేస్తున్నట్లు సమాచారం మేరకు దాడి చేశారు. షేక్ బాషా అనే వ్యక్తి కత్తులు తయారు చేస్తున్నట్లు గుర్తించి అతని వద్ద ఉన్న 250 కోడికత్తులు, పదును పెట్టే మిషన్‌ను స్వాధీనం చేసుకొని నింధితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కృష్ణయ్య తెలిపారు. ఎక్కడైన అసాంఘిక కార్యకలాపాలు జరిగితే హెల్ప్ లైన్ నెంబరు 8333813228కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

జగనన్న తోడు చెక్కుల అందజేత

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చిరువ్యాపారులకు జగనన్న తోడు అద్భుత పథకమని చిలకలూరిపేట ఎంపీపీ దేవినేని శంకరరావు చెప్పారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జగనన్న తోడు ఆరో విడత 337 మంది లబ్ధిదారులకు రూ.33.70లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డీ వ్యాపారులు, వ్యక్తిగతంగా అప్పుల పాలు కాకుండా ప్రభుత్వం చిరు వ్యాపారులకు జగనన్న తోడు పథకం రూపొందించిందని, లబ్ధిదారులు ప్రభుత్వం అందజేసిన నగదును తమ వ్యాపారావృద్ధికి వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. కోడె సుధారాణి, ఎంపీడీవో హేమలతాదేవి, ఏపీఎం ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సంక్రాంతి పండుగ క్రాంతిని గుంటూరు నగరానికి నగర పాలక సంస్థ సంక్రాంతి సంబరాల ద్వారా తెచ్చిందని జిల్లా కలెక్టర్ యం. వేణుగోపాల రెడ్డి అన్నారు. బుధవారం యన్.టి.ఆర్ స్టేడియంలో గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న సంక్రాంతి సంబరాల బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్, యం.యల్.సి అప్పిరెడ్డి, మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, కమీషనర్ కీర్తి చేకూరి, అధికారులు, ప్రతినిధులు ఆవిష్కరించారు. నగర మేయర్ అధ్యక్షతన జరిగిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, సంక్రాంతి అంటేనే తెలుగు ప్రజలకు అత్యంత ముఖ్యమైన పండుగ అని, సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాలలో జరిగే పండుగ శోభను నగర పాలక సంస్థ గుంటూరు నగర ప్రజలకు చేరువ చేసిందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అని అటువంటి పండుగ గుంటూరు నగరంలో జరుగుతుందని, నగర ప్రజలు సంక్రాంతి సంబరాలు ఆస్వాదిస్తారని కోరుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చంద్రగిరి యేసురత్నం, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు, డిప్యూటీ కమీషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఈ.ఈ సుందర రామి రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మూడు రోజుల సంక్రాంతి సంబరాలు



విశాలాంధ్ర-నరసరావుపేట: నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో సంక్రాంతి వేడుకలను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణ పరిధిలోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఈ సంక్రాంతి వేడుకలను ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు సంక్రాంతి సంబరాలను అత్యం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈనెల 13వ తేదీన జబర్దస్త్ టీం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతాయన్నారు. 14వ తేదీ భోగి పండుగ సందర్భంగా గంగిరెద్దులు, హరిదాసులు విన్యాసాలు, లక్ష్మీదేవికి పూర్ణ కుంభ స్వాగతం, సాయంత్రం సింగర్ సునీత, మల్లికార్జున్, గోపిక పూర్ణిమ దీపిక ల సంగీత విభావరి ఉంటుందన్నారు. 15వ తేదీ న ఇండియన్ లెజెండ్రీ సింగర్ మాల్గుడి శుభ, ఒడిస్సా పైకాయిన, ఈజిప్ట్ షో విక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. 16వ తేదీ సాయంత్రం సింగర్ సింహ సంగీత విభావరి, శివారెడ్డి మిమిక్రీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సంబరాలకు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు హాజరవుతారని అన్నారు. పట్టణ, పరిసర గ్రామాల నుండి ఉచిత బస్‌సర్వీస్‌లు ఏర్పాటు చేస్తున్నామని పల్నాడు జిల్లాలోని ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి పిలుపునిచ్చారు.

మృతదేహాలను బహిరంగంగా తరలించవద్దు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : రైలు ప్రమాదాలలో, గుర్తుతెలియని మృతదేహాలను బహిరంగంగా రిక్షాల మీద, ద్విచక్ర వాహనాల మీద బర్రెల గ్రౌండ్లకు తరలించవద్దని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బుధవారం బాపట్ల రైల్వే స్టేషన్ నుంచి మున్సిపల్ హైస్కూల్ మీదుగా పొన్నూరు నిడుబ్రోలులో మృతి చెందిన గుర్తుతెలియని మృతదేహంను బాపట్ల రైల్వే పోలీసులు రిక్షా కార్మికుడు అంజి ద్వారా బాపట్ల బృందావనం బర్రెల గ్రౌండ్‌కు రిక్షాపై మృతదేహం తీసుకెళ్లడం దృశ్యమును జిల్లా కలెక్టర్ సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని ఇటువంటి సంఘటన పునరావతం కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ సీసీ ఆనంద్ పాల్ సంబంధిత అధికారులతో మాట్లాడి బాపట్ల ఏరియా హాస్పిటల్‌లలో తెలియని మృతదేహాన్ని తరలించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామని ఆ విషయాలు ప్రజలందరూ కూడా గమనించాల్సిందిగా సూచించారు. నూతన జిల్లా ఆవిర్భవిస్తున్న సమయంలో ఇటువంటి ఘటనలు పునరావతం కాకూడదని సంబంధిత అధికారులు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

ఘనంగా జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-రెంటచింతల: వాహన చోదకులు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు జీరో శాతానికి చేరుతాయని స్థానిక పరాశక్తి సిమెంట్ పరిశ్రమ మేనేజరు ఎంఎన్ రాజు అన్నారు. బుధవారం పరాశక్తి ప్రాంగణంలో 43వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించారు.వాహన చోదరులకు పలు సూచనలు చేశారు. డ్రైవర్లకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. బ్యానర్లు చేతబట్టి ప్రదర్శన చేపట్టారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

గాలి నాణ్యత పెంచేందుకు ప్రణాళికలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరంలో గాలి నాణ్యతను పెంచేందుకు కేంద్ర కాలుష్యనియంత్రణ మండలి జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం శాఖల వారీగా సూక్ష్మ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో గుంటూరు నగరంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సీఏపీ) నిధుల వినియోగం ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాన్ అటెన్మెంట్ సిటిగా గుర్తించినందున నగరంలో గాలి నాణ్యత పెంచేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం ద్వారా నిదులను మంజూరు చేస్తుందన్నారు. దీని కోసం బారీ వాహనాలను నగరంలో నిర్దేశిత సమయంలోనే అనుమతించేలా రవాణా, పోలీస్ శాఖలు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ వద్ద వాహనాల ఇంజన్లు ఆపివేసేలా వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత స్థాయి కంటే ఎక్కువగా కాలుష్యాన్ని విడుదల చేస్తున్న వాహనాలను తనిఖీ చేసి అపరాధ రుసుం విదించాలన్నారు. నగరంలో సీఎన్జీ, ఎలక్ట్రికల్ వాహనాలు వినియోగం పెంచేలా సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. గాలిలో కాలుష్యాన్ని తగ్గించేందుకు అమలు చేయాల్సిన చర్యలు, చేపట్టాల్సిన పనులపై సూక్ష్మ ప్రణాళికల నివేదికలను శాఖల వారీగా వెంటనే రూపొందించి ప్రాణ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాదాన్యాత ఇచ్చి అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాస్త్రవేత్త ఎస్ కార్తికేయ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ శ్రీనివాసరావు, జిల్లా ఉప రవాణా కమిషనర్ కరీం, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు విజయరత్నం, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ఎస్ పద్మశ్రీ, నెడ్ క్యాప్ డీఎం వి కృష్ణారెడ్డి, మైనింగ్ ఏడీ డీడీఆర్ కుమార్, ఆర్టీసీ ఏటీఎం కె సత్యన్నారాయణ, నగరపాలక సంస్థ ఈఈ వి కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రావూరి చంద్రయ్య మృతిపై దర్యాప్తు ప్రారంభం

విశాలాంధ్ర-మేడికొండూరు: గత సంవత్సరం ఏప్రిల్ 16వ తేదీ పేరేచర్ల సమీపంలోని యూనివర్సల్ కాలేజీ డిప్లమా మొదటి సంవత్సరం విద్యార్థి రావూరి చంద్రయ్య (20) కాలేజీ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై మృతి చెందిన సంఘటన తెలిసిందే. చంద్రయ్య ను యూనివర్సిటీ కాలేజీ యాజమాన్యం హత్య చేసి రైల్వే ట్రాక్ పై పడేసినారనే తల్లిదండ్రుల ఆరోపణ మేరకు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు అధికారిగా లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ పులిపాటి అనిల్ కుమార్‌ను నియమించింది. దర్యాప్తులో భాగంగా అనిల్ కుమార్ బుధవారం రావూరి చంద్రయ్య మృతి చెందిన ప్రాంతమైన రైలు పట్టాలతో పాటు కాలేజీ హాస్టల్ గదిని పరిశీలించారు. కాలేజీ సిబ్బందితో పాటు సహచర విద్యార్థులను చంద్రయ్య మృతి చెందిన నాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.చంద్రయ్య తల్లిదండ్రులైన రూతమ్మ, సాల్మన్ రాజులతో మాట్లాడారు. రావూరి చంద్రయ్య మృతి పై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ పులిపాటి అనిల్ కుమార్ తెలిపారు.

సిమెంట్ బస్తాలు ఎక్కడ ఉన్నాయి?

విశాలాంధ్ర-భట్టిప్రోలు : గ్రామ సచివాలయ నిర్మాణానికి వచ్చిన సిమెంట్ బస్తాలు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని కో ఆప్షన్ సభ్యులు సలీం అధికారులను నిలదీశారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య నిర్వహించారు. ఈ సమావేశంలో సలీం మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు 23న భట్టిప్రోలు - 2 నూతన సచివాలయం నిర్మాణానికి 540 కెసిపి సిమెంట్ బస్తాలు వచ్చాయని ఆ బస్తాలు ఏమైయ్యాయి, ఎక్కడ ఉన్నాయో సమాదానం చెప్పాలంటూ అధికారులను నిలదీశారు. భట్టిప్రోలు గ్రామంలో 8 రేషన్ షాపులకు గాను 3 షాపులకు మాత్రమే రేషన్ అందిందని మిగిలిన 5 షాపులలో 2761 కార్డు దారులకు నేటి వరకు రేషన్ ఎందుకు అందలేదని ఆయన ప్రశ్నించారు. నాడు - నేడు పథకం ద్వారా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్లు ఎందుకు నిరపయోగంగా ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఖరీఫ్‌లో సండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు భట్టిప్రోలులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నప్పటికి ఎందుకు ఏర్పాటు చేయడంలేదో అధికారులు సమాదానం చెప్పాలంటూ ప్రశ్నించారు. మేము అధికార పక్షంలో ఉన్నామా ? ప్రతిపక్షంలో ఉన్నామా ? అంటూ సలీం ఆవేదన చెందారు. ఎంపిపి డి. లలితకుమారి మాట్లాడుతూ అధికారులు విధి నిర్వహనలో నిర్లక్ష్యాని విడనాడాలని నిర్లక్ష్యంగా వ్యవహరించడం ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యురాలు టి. ఉదయ భాస్కరి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చియ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి, ఎంపిడిఓ జి. చంద్రశేఖర్, ఎంపిటిసి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేణుగోపాలునికి పూజలు



విశాలాంధ్ర-భట్టిప్రోలు : మండలంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 27వ రోజు మండలంలోని ఐలవరం గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 27 నక్షత్రాలకు సంకేతంగా బుధవారం కూడారై ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటంతో గ్రామ పురవీధుల్లో నగర సంకీర్తన గావించారు. భక్తులు స్వామివార్లకు హారతులు ఇచ్చి కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొసనం భాస్కర వెంకట రమణ, ఫణితపు నాగులు, గుద్దంటి జగన్‌మోహనరావు, వామనపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కేఎస్‌కేలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-భట్టిప్రోలు : మండల కేంద్రమైన భట్టిప్రోలులోని కెఎస్‌కె విద్యాసంస్థలలో బుధవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. కబడ్డీ, మ్యూజికల్ ఛైర్స్, క్యారమ్స్, ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్ తదితర ఆటలను నిర్వహించగా విద్యార్థినీలు పోటాపోటీగా పాల్గొన్నారు. ఆటలు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాచర్ల భాస్కరరావు, బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ పి. రాజేష్ విక్టర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. స్వప్నలత, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రేపు వెల్లటూరులో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-భట్టిప్రోలు : సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలంలోని వెల్లటూరు వాసవిక్లబ్, సంతూర్ కంపెని సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 13న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు నాగళ్ళ ఆంజనేయులు బుధవారం తెలిపారు. స్థానిక వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు జరుగుతాయని ముగ్గు, రంగులు, ఎవరికి వారే తెచ్చుకోవాలన్నారు. ప్రతి మహిళకు కామన్ గిఫ్ట్ అందజేస్తామన్నారు. వివరాలనకు 99515 54929 నంబరును సంప్రదించాలని కోరారు.

కార్పొరేట్‌కు ధీటుగా డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు

విశాలాంధ్ర-మంగళగిరి : కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లను నిర్మించడం జరిగిందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని జాతీయ రహదారి వెంబడి సుమారు రూ.1.30 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ కేర్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి ప్రారంభించారు.